



## 40లక్షల కస్టమర్ దేవుళ్ల నమ్మకం

# మహీంద్రా ట్రాక్టర్స్..

### నాగపూర్ నుండి ఖమ్మం చేరిన మహీంద్రా అశ్వమేధయాగం ర్యాలీ

- ◆అశ్వమేధయాగం ర్యాలీకి ఖమ్మంలో ఘన స్వాగతం
- ◆ప్రత్యేక పూజలు చేసిన వేదపండితులు
- ◆ముఖ్యఅతిథులుగా హాజరైన వంద మంది కస్టమర్లు
- ◆మహీంద్రా ట్రాక్టర్స్ ర్యాలీకి ఖమ్మంలో అపూర్వ స్పందన
- ◆కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన మహీంద్రా ఉద్యోగులు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

దేశంలో నలభై లక్షల మంది కస్టమర్ దేవుళ్లతో తిరుగులేని అతిపెద్ద వ్యవస్థగా మహీంద్రా ట్రాక్టర్స్ తులతూగుతోందని, ఆ సంస్థ జోనల్ మార్కెటింగ్ హెడ్ ఆశిష్, ఖమ్మంలోని వెంకటరమణ ఆటో మోబైల్స్ జీఎం పెంట్యాల హుస్సేన్ చౌదరి, సర్వీస్ జీఎం అన్వర్ అభిప్రాయపడ్డారు. అశ్వమేధ యాగాన్ని తలపించేలా మహీంద్రా ట్రాక్టర్స్ కంపెనీ తాజాగా దేశ వ్యాప్తంగా ఐదు ట్రాక్టర్లను ఐదు ప్రాంతాలకు విడుదల చేసి దేశ వ్యాప్తంగా మహీంద్రా కంపెనీ తన ప్రస్థానాన్ని మరింతగా చాటుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో



ఇటీవల నాగపూర్ నుండి తన జైత్ర యాత్రను ప్రారంభించుకున్న మహీంద్రా ట్రాక్టర్ సోమవారం ఏపీ నుండి తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో అడుగు పెట్టింది. ఈ సందర్భంగా ఖమ్మం శ్రీ వెంకటరమణ ఆటోమోబైల్స్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా సరిహద్దుల్లో అశ్వమేధయాగం ట్రాక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ వెంకట రమణ ఆటోమోబైల్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వేద పండితుల ఆశీర్వచనాలు, వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఖమ్మం నగరంలోకి మేళతాళాలతో, నృత్యాలతో వంద మంది మహీంద్రా కస్టమర్ల సమక్షంలో భారీ ర్యాలీ చేపట్టారు. ఖమ్మంలో ర్యాలీ ఆకట్టుకుంది.

### ఖమ్మంలో అపూర్వ స్వాగతం..

ఖమ్మం శ్రీవెంకటరమణ ఆటోమోబైల్స్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అశ్మమేధయాగం ర్యాలీకి ఖమ్మం నగరంలో అడుగుపెట్టగానే విశేష స్పందన లభించింది. తొలుత ఖమ్మం నగర సమీపంలోని వైరా రోడ్ లో గొల్లగూడెం వద్ద ఉన్న శ్రీ వెంకటరమణ ఆటోమోబైల్స్ ప్రాంగణం నుండి ప్రారంభమైన ర్యాలీ శ్రీశ్రీ సర్కిల్, మమత హాస్పిటల్ రోడ్, గొల్లగూడెం సర్కిల్ మీదుగా మహీంద్రా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. పూల దండలు, ప్రత్యేకంగా ఆకర్షించి నాగపూర్ నుండి వచ్చిన ట్రాక్టర్‌ను చూసేందుకు ఖమ్మం నగర ప్రజలు ఆసక్తిని చూపించారు. దేశంలో 40లక్షల మంది విలువైన కస్టమర్ల నమ్మకానికి ప్రతీకగా ఉన్న మహీంద్రా ను దేశంలో అన్ని రాష్ట్రాల్లో కస్టమర్లు విశేషంగా ఆదరిస్తున్నారని శ్రీవెంకటరమణ ఆటోమోబైల్స్ జనరల్ మేనేజర్ పెంట్యాల హుస్సేన్ చౌదరి, మహీంద్రా ట్రాక్టర్స్ జోనల్ మార్కెటింగ్ హెడ్ ఆశిష్, సర్వీస్ మేనేజర్ అన్వర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి అడుగుపెట్టిన నాగపూర్ ట్రాక్టర్‌కు ఖమ్మం జిల్లాలో అపూర్వంగా స్వాగతం పలికినందుకు సంతోషంగా ఉందన్నారు. .



### అబ్బుర పరిచిన నాగపూర్ ట్రాక్టర్

నాగపూర్ నుండి ప్రత్యేకంగా అలంకరించుకుని వివిధ రాష్ట్రాల సరిహద్దులు దాటుకుంటూ తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా సరిహద్దుల్లో ప్రవేశించిన మహీంద్రా ట్రాక్టర్‌కు శ్రీ వెంకటరమణ ఆటోమోబైల్స్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. ఏపీ నుండి ఖమ్మం జిల్లా సరిహద్దుల్లోకి చేరుకోగానే ఎదురేగి స్వాగతం పలికారు. ప్రధానంగా శ్రీ వెంకటరమణ ఆటోమోబైల్స్ జీఎం పెంట్యాల హుస్సేన్ చౌదరి, సర్వీస్ జీఎం అన్వర్, మహీంద్రా కంపెనీ జోనల్ మార్కెటింగ్ హెడ్ ఆశిష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా మహీంద్రా కంపెనీ తన ప్రస్థానాన్ని చాటుకుంటుందని వారు తెలిపారు. దేశంలో అతిపెద్ద ట్రాక్టర్ ఉత్పత్తి దారు మహీంద్రా కంపెనీ అని వారు తెలిపారు. అనేక ఏండ్లుగా కస్టమర్ల నమ్మకం, కంపెనీ ట్రాక్టర్ ఉత్పత్తిలో నాణ్యత, ఆధునిక సాంకేతికత, అందమైన రూపం, అధిక మైలేజీ, సులువుగా లభ్యమయ్యే ట్రాక్టర్ విడిభాగాలు తదితర ఎన్నో సాంకేతిక అంశాలు మహీంద్రా కంపెనీని దేశంలో నెంబర్ వన్‌గా నిలిపాయని వారు సగర్వంగా ప్రకటించారు. ఖమ్మంలో గ్రాండ్ సక్సెస్ చేశారు.